



బళ్లారి చౌరస్తాలో సీతారాముల కల్యాణోత్సవం



పులకించిన భద్రగిరి

భద్రగిరి పులకించింది.. భక్తకోటితో హోరెత్తింది. పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో బుధవారం సీతారాముల కల్యాణ వేడుక అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజాము నుంచే మొదలైన వేడుక మధ్యాహ్నం ముత్యాల తలంబ్రాలతో ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రటరీ శాంతికుమారి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయ మూర్తి పీఎస్ నరసింహ, హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఐజీ ఏవీ రంగనాథ్, టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, దేవనాథ రామానుజ జీయర్‌స్వామి తదితరులు తరలివచ్చి కల్యాణ వేడుకను తిలకించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి రావడంతో భద్రాచలం కోలాహలంగా మారింది. -భద్రాచలం

కన్నుల పండువగా సీతారాముల కల్యాణ వేడుక



జీలకర్ర బెల్లంను భక్తులకు చూపుతున్న దృశ్యం



కల్యాణం వీక్షిస్తున్న మంత్రి సురేఖ, సీఎస్ శాంతికుమారి



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



స్వామివారి ఊరేగింపు



ద్వారకా తిరుమల దేవస్థానం వారి పట్టువస్త్రాలు



గౌతమీ నదిలో పుణ్య స్నానాలు



వైభవంగా రాములోరి కల్యాణం

- ఉమ్మడి జిల్లాలో ఘనంగా శ్రీరామనవమి
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- కన్నులపండువగా కల్యాణోత్సవాలు





కర్నూలు నగరంలోని రాంబొట్ల ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవం, వేడుకను తిలకించేందుకు తరలివచ్చిన భక్తులు

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 17: శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం ఉమ్మడి జిల్లాలో శ్రీరామ నవమి పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో సీతారాముల కల్యాణం చూడ్డానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. నగరంలోని వివిధ వైష్ణవ ఆలయాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల పెళ్లి కళ కొట్టొచ్చినట్లు కనిపించింది. చలువ పందిళ్ల కింద కూర్చొని కల్యాణ వేడుకలను కనులారా తిలకించి పులకించారు. భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు.

ప్రశాంత వాతావరణం కల్పించాలి

- నామినేషన్లలో ఘర్షణలకు తావు ఇవ్వవద్దు
- పోలీసు అధికారులను ఆదేశించిన ఎస్పీ

మంత్రాలయం, ఏప్రిల్ 17: మంత్రాలయం నియోజకవర్గంలో నామినేషన్లు వేసేందుకు వచ్చే రాజకీయ నాయకులకు ప్రశాంత వాతావరణం కల్పించాలని ఎస్పీ జి. కృష్ణకాంత్ పోలీసు అధికారులకు సూచించారు. గురువారం ఎన్నికల నామినేషన్లు, స్ట్రాంగ్ రూమ్‌లు, పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ల కార్యాలయాలు, ప్రధాన రహదారుల్లో బారికేడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్లు వేసేందుకు వచ్చేవారికి వంద మీటర్ల దూరంలో ఉండేలా బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులతో అన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థుల వెంట ఐదుగురికి మాత్రమే అనుమతి ఇవ్వాలని, వాహనాలను బయటే పార్కింగ్ చేయిచాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. నామినేషన్ల సందర్భంగా గొడవల్లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముహూర్తాలను బట్టి ప్రధాన పార్టీలు ఒక రోజే నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున పటిష్ఠ భద్రత కల్పించాలని అన్నారు. ఆయన వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీధర్‌మూర్తి ఉన్నారు. డీఎస్పీ సీతారామయ్య, మంత్రాలయం, కోసిగి సీఐలు ఎరిషావలి, ప్రసాద్, మంత్రాలయం, మాధవరం ఎస్‌ఐలు గోపీనాథ్, కృష్ణమూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎస్‌ఐ వేణుగోపాల్ రాజు, ఏఎస్‌ఐ ఆనందరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంత్రాలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

రేపు ఆలూరులో చంద్రబాబు ప్రజాగళం

విజయవంతం చేయండి: తిక్కారెడ్డి



కర్నూలు(అర్బన్)/ఆలూరు, ఏప్రిల్ 17: ఆలూరులో ఈనెల 19 న జరగనున్న నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిక్కారెడ్డి కోరారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 19వ తేదీ మధ్యాహ్నం 2.40 గంటలకు ఆలూరు అగ్రహారం కొండ ఎదురుగా ఉన్న హెలిప్యాడ్‌కు చంద్రబాబు చేరుకుంటారని, అక్కడి నుంచి 2.55 గంటలకు అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ చేరుకుని మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు హాజరై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. 4.40కి అక్కడి నుంచి బయలు దేరి 4.50 గంటలకు హెలిప్యాడ్ చేరుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మంచి ముహూర్తం..

- పండితుల వద్దకు అభ్యర్థులు
- నామినేషన్లకు ఆ మూడు తేదీలు..



మల్లన్న సన్నిధిలో పోరుగు జిల్లా అభ్యర్థి

- టీడీపీ నాయకుల ఘన స్వాగతం


అభిమానులతో పరిటాల సునీత, తనయుడు శ్రీరామ్

ఎన్నికల కమిషన్ వేటు

... డీస్ బ్రాంచ్ ఇండియన్ పోస్టల్ ఆఫీసర్ అభిషేక్ రాయల్ విచారణ చేయించి సస్పెండ్ చేశారు.

ఆత్మకూరు తొలి ఎమ్మెల్యే వెంగళరెడ్డి

- నియోజకవర్గంగా ఏర్పడిన తొలిసారే వరించిన మంత్రి పదవి
- ఆయన హయాంలోనే కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు
- ఆయన జ్ఞాపకార్థంగా ఆత్మకూరులో ఎ. వెంగళరెడ్డినగర్ స్థాపన

ప్రస్థానం







ఒకే వ్యక్తికి రెండు నియోజకవర్గాల్లో ఓటు..



తొలి రోజే నామినేషన్‌కు సిద్ధమైన బీవీ, బుట్టా





నేటి నుంచి నామినేషన్లు

- ఉదయం 11 గంటలకు నోటిఫికేషన్ జారీ
- నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి
- 11 నుంచి 3 గంటల వరకు స్వీకరణ
- 25 వరకు కొనసాగనున్న ప్రక్రియ



కర్నూలు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి): కందనవోలు గడ్డపై సార్వత్రిక ఎన్నికల పోరు కీలక దశకు చేరుకుంది. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించి ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. కర్నూలు పార్లమెంట్ స్థానం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టరు డాక్టర్ జి.సృజన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఎంపీ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గం ఆర్‌ఓలు ముందుగా నిర్ణయించి ఆఫీసుల్లో ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ప్రధాన పార్టీలు ఎంపీ సహా ఎమ్మెల్యేల అభ్యర్థులను ఎంపిక చేశారు. నేడు శుభ ముహూర్తాలు ఉండడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి సన్నాహాలు చేసుకున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు ఒకే సమయంలో ఆర్‌ఓ ఆఫీసుకు చేరకుండా ముందుగానే ఏ సమయంలో రావాలో అనుమతి తీసుకున్నారు.

● నామినేషన్ల స్వీకరణ ఎక్కడ..?:

జిల్లాలో కర్నూలు పార్లమెంట్ సహా కర్నూలు, కోడుమూరు (ఎస్సీ), ఆదోని, ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పాణ్యం నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఎంపీ అభ్యర్థులు లోక్‌సభ స్థానం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరు చాంబరులో, కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థులు కర్నూలు కార్పొరేషన్ కమిషనర్ చాంబరులో, కోడుమూరు నియోజకవర్గం అభ్యర్థులు కర్నూలు ఆర్డీఓ ఆఫీసులో, ఎమ్మిగనూరు అభ్యర్థులు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో, మంత్రాలయం అభ్యర్థులు స్థానిక తహసీల్దారు ఆఫీసులో, ఆదోని నియోజకర్గం అభ్యర్థులు ఆదోని సబ్ కలెక్టరు చాంబరులో, ఆలూరు అభ్యర్థులు స్థానిక తహసీల్దారు ఆఫీస్, పత్తికొండ అభ్యర్థులు స్థానిక ఆర్డీఓ ఆఫీసులో, పాణ్యం నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనుకునే అభ్యర్థులు కర్నూలు జేసీ చాంబరులో రిటర్నింగ్ అధికారి అయిన జేసీ నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారు. నామినేషన్ పత్రాలు పూరించడానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రతి ఆర్‌ఓ కేంద్రంలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు.

● 25 ఏళ్లు నిండిన భారత పౌరులై ఉండాలి

పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల నుంచి ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు 25 ఏళ్లు నిండిన భారతీయ పౌరులై ఉండాలి. ఎంపీగా పోటీ చేసే జనరల్ అభ్యర్థులు రూ.25 వేలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు రూ.12,500, అసెంబ్లీ స్థానాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే జనరల్ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే రూ.5 వేలు నగదు లేదా చలానా రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఫారం-2బీలో నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. నామినేషన్ పత్రాలతోపాటు రూ.10 నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్‌పై ఫారం-26 అఫిడవిట్ సమర్పించాలి. క్రిమినల్ కేసులు ఉంటే ఆ వివరాలు అందజేయాల్సి ఉంటుంది. ప్రమాణ పత్రం అందజేయాలి. నామినేషన్ రోజు నుంచి అభ్యర్థులు ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరిచి.. ఆ ఖాతా నుంచే ఎన్నికల ఖర్చులు నిర్వహించాలి. ఖర్చుల వివరాలు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేయాలి.

● అభ్యర్థి వెంట నలుగురే

పార్లమెంట్ సహా అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం ఉదయం 11 గంటలకు ఫారం-1 మేరకు రిటర్నింగ్ అధికారులు (ఆర్‌ఓ) గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తారు. అదే సమయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. ఆ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాట్లు పూర్తి చేశాం. కర్నూలు పార్లమెంట్ స్థానానికి ఆర్‌ఓ నేనే కావడంతో ఎంపీగా పోటీ చేసే కర్నూలులో నా చాంబర్ (కలెక్టరేట్)లో నామినేషన్లు స్వీకరిస్తాం. అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్‌ఓలు తమ ఆఫీసులు, కొన్ని నియోజకవరాల్లో తహసీల్దారు ఆఫీసుల్లో స్వీకరిస్తారు. నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేశాం. ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చాం. అభ్యర్థులు తమ వెంట నలుగురిని మాత్రమే తీసుకు రారాలి. ఆర్‌ఓ ఆఫీసు నలువైపుల వంద మీటర్ల దూరంలో ఆంక్షలు అమల్లో ఉంటాయి. వాహనాలు అక్కడే ఆపేయాలి. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశాం.

\- డాక్టర్ జి. సృజన, కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి, కర్నూలు




ఆర్డీవో కార్యాలయం వద్ద

● లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్‌ఓల వివరాలు

పార్లమెంట్/అసెంబ్లీ నియోజకవర్గం	ఆర్‌ఓ పేరు	ప్రస్తుత హోదా	నామినేషన్లు స్వీకరించే ఆఫీసు	సెల్ ఫోన్ నంబరు
కర్నూలు పార్లమెంట్	డాక్టర్ జి.సృజన	కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి	కలెక్టర్ చాంబర్	9440290999
కర్నూలు అసెంబ్లీ	ఎ.భార్గవతేజ్	కర్నూలు కార్పొరేషన్ కమిషనర్	కార్పొరేషన్ ఆఫీస్	8106228899
కోడుమూరు (ఎస్సీ)	ఎం.శేషిరెడ్డి	కర్నూలు ఆర్డీఓ	కర్నూలు ఆర్డీఓ ఆఫీస్	9849904163
పత్తికొండ	నాగలక్ష్మి	పత్తికొండ ఆర్డీఓ	ఆర్డీఓ ఆఫీస్	8333989005
ఆదోని	శివనారయణశర్మ	ఆదోని సబ్ కలెక్టర్	సబ్ కలెక్టర్ ఆఫీస్	9849904164
ఎమ్మిగనూరు	టి.చిరంజీవి	ఎస్‌హెచ్ ఎస్.డిప్యూటీ కలెక్టర్	ఎమ్మిగనూరు తహసీల్దారు ఆఫీస్	9849587489
మంత్రాలయం	ఎ.మురళి	హంద్రీనీవా ఎస్.డిప్యూటీ కలెక్టర్	మంత్రాలయం తహసీల్దార్ ఆఫీస్	8121965442
ఆలూరు	డి.రామునాయక్	హంద్రీనీవా-4 ఎస్.డిప్యూటీ కలెక్టర్	ఆలూరు తహసీల్దారు ఆఫీస్	9849228338
పాణ్యం	నారపురెడ్డి మౌర్య	కర్నూలు జేసీ	కర్నూలు జేసీ చాంబర్ (కలెక్టరేట్)	8978840011

నిబంధనలు పాటించండి

- జిల్లాలో 294 మంది వలంటీర్లు రాజీనామా
- 2,204 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన

కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 17: ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో నిబంధనలు పాటించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల సంసిద్ధతపై కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి కర్నూలు పార్లమెంటులో ఉండే 7 అసెంబ్లీ స్థానాలు, నంద్యాల పార్లమెంటులో భాగంగా ఉండే పాణ్యం నియోజకవర్గానికి కూడా నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. 8 మంది రిటర్నింగ్ అధికారులతో పాటు కర్నూలు పార్లమెంటుకి సంబంధించిన రిటర్నింగ్ అధికారిగా ఉండే తనతో సహా గురువారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆన్‌లైన్‌లోనూ నామినేషన్లు సమర్పించే వెసలుబాటును ఎన్నికల కమిషన్ సువిధ పోర్టల్‌లో కల్పించిందని, ఆన్‌లైన్‌లో నామినేషన్లు సమర్పించినప్పటికీ సంబంధిత పత్రాలను ఫిజికల్‌గా సంబంధిత నియోజకవర్గాల ఆర్వోలకు చివరి నామినేషన్ తేదీ నాటికి అందజేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళి ప్రవర్తనకు వ్యతిరేకంగా ప్రవర్తించిన 40 మంది వలంటీర్లను తొలగించామన్నారు. 294 మంది వలంటీర్లు రాజీనామా చేశారనీ పేర్కొన్నారు. కర్నూలు కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు జయమ్మ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి మీడియా నోడల్ అధికారి వెంకటలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

● ఎన్నికల షెడ్యూల్ ఇలా

● నోటిఫికేషన్	: ఏప్రిల్ 18
● నామినేషన్ల స్వీకరణకు ఆఖరు	: ఏప్రిల్ 25
● నామినేషన్ పరిశీలన	: ఏప్రిల్ 26
● ఉపసంహరణకు ఆఖరు	: ఏప్రిల్ 29
● ఓటర్ల తీర్పు (పోలింగ్)	: మే 13
● ఓట్ల లెక్కింపు	: జూన్ 4

కర్నూలు ఓటర్లు 2,96,097

- నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ
- 100 మీటర్ల దూరంలో బారికేడ్ల ఏర్పాటు



కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 17: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల సమయం వచ్చేసింది. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులు నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ వేయాల్సి ఉంటుంది. 2011 ప్రకారం నియోజకవర్గంలోని 33 వార్డుల్లో 258 పోలింగ్ కేంద్రాల్లో 2,96,097 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,46,685 పురుష ఓటర్లు ఉండగా.. 1,49,412 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధుల కోసం ప్రస్తుతం 1550 మందిని నియమించారు. ఈనెల 25వతేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే నామినేషన్లకు అనుమతి ఉంటుంది. సెలవురోజులు, ఆదివారం నామినేషన్లు స్వీకరించరు. 26న నామినేషన్‌ల పరిశీలన అనంతరం 29న అభ్యర్థుల విత్‌డ్రా చేసుకోవాలంటే మధ్యాహ్నం 3గంటల్లోగా చేసుకోవాలి.

● ఐదుగురికే అనుమతి

అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేసే అభ్యర్థితోపాటు మరో నలుగురికి మాత్రమే లోపలికి అనుమతి ఉంటుంది. అభ్యర్థి వెంట గన్‌మెన్లు ఉంటే వారి వద్ద ఉన్న ఆయుధాలను బయటే ఉంచాల్సి ఉంటుంది. అభ్యర్థి వెంట వచ్చిన ప్రజలు, వాహనాలు వంద మీటర్ల దూరంలో ఉండాలి. ఇప్పటికే నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద వద్ద బారికేడ్లు ఏర్పాట్లు చేశారు.

● మూడు చెక్‌పోస్టుల ఏర్పాటు

కర్నూలు నియోజకవర్గం సరిహద్దులో మొత్తం మూడు చోట్ల ఎన్నికల అధికారులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. వాహనాల్లో వచ్చే మద్యం, డబ్బు, కానుకలు తదితర వాటిని తనిఖీ కోసం సుంకేసుల రోడ్డులోని కార్తీక్ హాస్పిటల్, జొహరాపురం-కేసీ కెనాల్ వద్ద వై.జంక్షన్, నంద్యాల చెక్‌పోస్టు వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అందులో ఎస్ఎస్‌టీ టీమ్‌లు తనిఖీలు చేస్తుంటాయి. వీరంతా మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారు. వీరితో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో టీమ్, ఎన్‌సీసీ, ఏఈవో, అకౌంటెంట్ టీమ్ వంటి ఏడు రకాల బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేస్తుంటాయి.

నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత పరిశీలన

- స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం గస్తీ
- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ కృష్ణకాంత్


ఎన్నికల కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్, ఆదోని సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి శివనారాయణ్ శర్మ

ఆదోని-ఆలూరు, ఏప్రిల్ 17: 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ కేంద్రాలను ఎస్పీ జీ కృష్ణకాంత్ పరిశీలించారు. బుధవారం ఆదోని, ఆలూరు నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను, నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బందోబస్తు, భద్రత ఏర్పాట్లు గురించి ఆరా తీశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు, పోలీసు బలగాలతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో ఎస్పీతో పాటు ఆదోని సబ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, డీఎస్పీ శివనారాయణస్వామి, ఆలూరు ఆర్వో రామునాయక్, తహసీల్దార్ చంద్రశేఖర్, సీఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

నామినేషన్ల నిబంధనలు

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 17: ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థి రూ.40లక్షలు మాత్రమే ఖర్చు పెట్టుకోవాలి. అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టడానికి వీల్లేదు. అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేసే అభ్యర్థి రూ.10వేలు ఎన్నికల సంఘానికి డిపాజిట్ చేయాల్సి వుంటుంది. వాటితోపాటు ఇటీవల తహసీల్దార్ చేత జారీ చేసిన కులధ్రువీకరణ పత్రం, తాజా బ్యాంక్ అకౌంట్, అభ్యర్థి స్టాంపుసైజ్ 8 పాస్ ఫొటోలు, ఫారం-26, అభ్యర్థి ఆస్తులు, అప్పులు,కేసులతో కూడిన అఫిడవిట్ సమర్పించాలి. అభ్యర్థి సంతకాలు చేసి నామినేషన్ పత్రం వెంట జత చేసి ఆర్వోకు అందజేయాలి. అక్కడే ఆర్వోచేతుల మీదుగా అభ్యర్థికి ప్రమాణం కూడా చేయిస్తారు. అభ్యర్థిని ప్రతిపాదించే వ్యక్తికి ప్రభుత్వ హోదాలో ఎలాంటి పదవులు ఉండరాదు. ఓటరు జాబితాలో అభ్యరి వరుస సంఖ్యతో పాటు వార్డు, పోలింగ్ స్టేషన్‌ను తెలియపరచాల్సి ఉంటుంది. స్వతంత్ర అభ్యర్థికి (ఇండిపెండెంట్‌గా పోటి చేసే వ్యక్తి) పదిమంది ప్రతిపాదించాల్సి వుంటుంది. దీంతో మూడు గుర్తులను అభ్యర్థికి కేటాయిస్తారు. అందులో అభ్యర్థి ఇష్టపూర్వకంగా గుర్తును కోరుకుంటే ఆ గుర్తును ఎన్నికల్లో కేటాయిస్తారు.

నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్




నందికొట్కూరు, ఏప్రిల్ 17: సార్వత్రిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ వెలువడనుంది. నోటిఫికేషన్ రోజు నుంచే నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్ స్వీకరణకు ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధి వరకు 144 సెక్షన్ అమలు చేశారు. ఇందుకు సంబంధించి పోలీస్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నామినేషన్ల స్వీకరణ రోజు నుంచి రోజు నుంచి మొదలు ఆయా నియోజకవర్గాల్లో చెక్‌పోస్టులను ప్రారంభిస్తున్నారు. నామినేషన్ కేంద్రానికి మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తుండగా అభ్యర్థితో సహా మొత్తం అయిదుగురికే నామినేషన్ కేంద్రానికి వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తమ నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా 100 నెంబరుకు ఫోన్ చేస్తే తక్షణమే పోలీసులు అక్కడికి చేరుకుని శాంతిభద్రతల సమస్య తలెత్తకుడా చూడనున్నారు. ఇందుకు సంబంధించి సెంట్రల్ ఫోర్స్ కూడా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరంలోనే అభ్యర్థులు తమ వాహనాలను నిలిపివేసి నామినేషన్ పత్రాలు దాఖలు చేసి వెళ్లాల్సి ఉంటుంది.

బైండోవర్ చేస్తారు

ఉల్లంఘిస్తే భారీ జరిమానా

కర్నూలు, ఏప్రిల్ 17: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్ దగ్గర పడింది. మే 13న పోలింగ్ జరుగనుంది. కొద్ది కాలంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఎన్నికలు వచ్చాయంటే శాంతిభద్రతల పరిరక్ష...

... నేరం కిందనే ... స్తారు. ఐపీసీ 106, 107, 108, 110 ... రెండు అంతకన్నా ... సార్లు బైండోవర్ అయితే ... రౌడీషీట్ కూడా నమోదు ... అవకాశం ఉంటుంది. ఎన్నికల ... ంపులు గుంపులుగా వెళ్లి గొడవ ..., శాంతిభద్రతలకు విఘాతం కలి... ంటి చర్యలకు పాల్పడకూడదు. ... ఎవరైనా పౌరులు తమపై అక్రమంగా ... లు బైండోవర్ పెట్టారని భావిస్తే హైకోర్టులో ... టిషన్ దాఖలు చేసుకోవచ్చు. కోర్టు పోలీసు... నోటీసులు జారీ చేసి రెండు వర్గాల వాదనలు ... తర్వాత కేసుపై నిర్ణయం తీసుకుంటుంది.



ఓటమి భయంతోనే జగన్ గులకరాయి డ్రామా

● టీడీపీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ఆలూరు, ఏప్రిల్ 17: రాష్ట్రంలో టీడీపీ ప్రభంజనం ఆరంభమైందని, అందుకే సీఎం జగన్ గులకరాయి డ్రామాతో సానుభూతి పొందేందుకు డ్రామాలకు పాల్పడుతున్నాడని టీడీపీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. ఈనెల 19న టీడీపీ అధినేత చంద్రబాబు ఆలూరు పర్యటనకు వస్తున్న తరుణంలో బహిరంగ సభా స్థలాన్ని కర్నూలు, నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, రాజశేఖర్, ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఈ గులకరాయి ఘటన దర్యాప్తులో బలహీనవర్గాలకు చెందిన వారిని బలి చేయడం తగదన్నారు. జగన్ ఎన్ని హామీలు, జిమ్మికులు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి పట్టం కట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనను టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వైకుంఠం శివప్రసాద్, జ్యోతి, అకేపోగు ప్రభాకర్, కురువ జయరాం, మీనాక్షి నాయుడు, అశోక్, సుధాకర్, షేక్షవలి, విజయభాస్కర్ పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ఏ ఫారం, బీ ఫారం అంటే..

తెలుసుకుందాం..

నందికొట్కూరు ఏప్రిల్ 17: 2024 సార్వత్రిక ఎన్నికల నగారా మోగి నెల రోజులవుతోంది. గురువారం నోటిఫికేషన్ వెలువడనుంది. ఎన్నికల సమయంలో ఏ-ఫాం, బీ-ఫాం అనే పదాలు తరుచూ వింటుంటాం. గుర్తింపు పొందిన ప్రాంతీయ లేదా జాతీయ రాజకీయ పార్టీలు తమ పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు బీ-ఫాంను ఇస్తాయి. అంటే ఫలానా నియోజకవర్గం నుంచి తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థి ఇతనే అని ఇచ్చే ధ్రువీకరణ పత్రమే ఇది. ఈ ఫారాన్ని పార్టీ అధ్యక్షుడు గాని, ఆ పార్టీకి చెందిన ప్రత్యేక ప్రతినిధి గానీ అభ్యర్థులకు అందిస్తారు. నామినేషన్ వేసే సమయంలో రిటర్నింగ్ అధికారికి అవసరమైన ధ్రువపత్రాల తో పాటు బీ-ఫాంను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఇలా బీ-ఫాంను సమర్పించిన అభ్యర్థులకే ఎన్నికల కమిషన్ ఆ పార్టీ గుర్తును కేటాయిస్తుంది. లేకపోతే అతడిని స్వతంత్ర అభ్యర్థిగా పరిగణిస్తుంది.

● పార్టీ అధ్యక్షుడు లేదా పార్టీ నియమించిన ప్రత్యేక ప్రతినిధి అభ్యర్థులకు బీ-ఫాంలు అందిస్తారు. ఆ అధికారాన్ని ఆయనకు అప్పగిస్తూ ఇచ్చేదే ఏ-ఫాం. దీనిని తీసుకున్న వ్యక్తికే అభ్యర్థులకు బీ-ఫాం ఇచ్చే అధికారం ఉంటుంది. ఫాంను తీసుకున్న వ్యక్తి దానిని ఎన్నికల అధికారికి సమర్పించి, తానే బీ-ఫాం ఇచ్చినట్లు స్పష్టం చేయాల్సి ఉంటుంది.

ఆరిఫ్ భాయ్.. ఆప్‌కి చాయ్ సూపర్

ఎన్నికల చిత్రాలు

వెలుగోడు పట్టణంలో పర్యటిస్తున్న టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డికి పాత బస్టాండ్‌లోని ఆరిఫ్ టీ స్టాల్ కంట పడింది. వెంటనే ఆయన తన వాహనాలను ఆపి నేరుగా టీ స్టాల్‌కు వెళ్లారు. అక్కడ తనతోపాటు అనుచరులతో కలిసి టీ తాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరిఫ్ టిస్టాల్ దగ్గర టీ ప్రియులతో ఎప్పుడు రద్దీగా ఉంటుంది. టీ కూడా బాగుంటుందని తెలుసుకున్న బుడ్డా నేరుగా టీస్టాల్ కెళ్లి టీ తాగారు. ఈ సందర్భంగా టీ స్టాల్ యజమాని ఆరిఫ్‌తో ఆయన ముచ్చటించారు. బుడ్డా రాకతో ఆ హోటల్ యజమాని ఆనందం వ్యక్తం చేశాడు. ఆరిఫ్ భాయ్ ఆప్‌కి చాయ్ సూపర్ అంటూ బుడ్డా కితాబు ఇచ్చారు.

\- వెలుగోడు



మురుగు నీరు స్వాగతం



అవ్వ డ్యాన్స్ అదిరే..!



చేరికలు..

వైసీపీని వీడి టీడీపీలోకి...



వైభవంగా సీతారాముల కల్యాణం


శ్రీరాముడిని దర్శించుకుంటున్న టీజీ భరత్


అన్నదానంలో పాల్గొన్న టీజీ భరత్

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 17: కర్నూలు పాత నగరంలోని రాంబొట్ల ఆలయంలో సీతారాముల కల్యాణం టీటీడీ వేద పండితుడు జీవీ కమలసాయినాథ శర్మ నేతృత్వంలో రమేశ్ శర్మ, షణ్ముఖ శర్మ, పవన్ శర్మ శాస్త్రోక్తంగా అభిజిత్ లగ్నంలో నిర్వహించారు. రాముల వారి పక్షాన ఆలయ చైర్ పర్సన్ నగరూరు దీప్తి, శ్రీనివాసులు దంపతులు, కన్యాదాతలుగా సీతమ్మవారి తరపున సోమిశెట్టి శ్రీధన్య, శ్రీనివాస్ పృథ్వీ వ్యవహరించారు. ఈ వేడుకలకు కర్నూలు సబ్ కోర్టు సీనియర్ జడ్జి మల్లీశ్వరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎన్. శమంతకమణి, ఆలయ ఈవో దినేష్ హాజరయ్యారు. అనంతరం వైసీపీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. నగరంలోని అశోక్‌నగర్ లోగల ప్రస న్న ఆంజనేయస్వామి, ద్వారకామాయి సాయిబాబా దేవస్థానం, సంకల్‌బాగ్‌లోని హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజలు, కల్యాణం చేశారు. నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కళ్లే చంద్రశేఖర శర్మ, హెచ్‌కే రాజశేఖర్‌రావు, ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కోశాధికారి హెచ్‌కే మనోహర్‌రావు పాల్గొన్నారు. నగరంలోని కొత్తపేటలోగల కోదండ రామస్వామి దేవా లయం, బళ్లారి చౌరస్తాలోని హనుమాన్ ఆలయం, జడ్పీ ఆవరణలోని ఓంకారేశ్వరీ సహిత ఆంజనేయస్వామి దేవాలయం, ఉల్చాల రోడ్డులోని శివసాయి రామాలయం, 19వ వార్డు మారుతీనగర్‌లోని మారుతి రామేశ్వర ఆలయం, 21వ వార్డు డాక్టర్స్ కాలనీలోని సీతారాముల ఆలయం, కిడ్స్ వరల్డ్ సమీపంలోని ఇస్కాన్ మందిరం, పాతనగరం ఎస్ నాగప్ప వీధిలోని చెన్నకేశవ స్వామి దేవాలయం, బాపూజీనగర్‌లోని కోదండ రామాలయం, స్థానిక రెవెన్యూ కాలనీలోని భరతమాత ఆలయం, షరీన్‌నగర్‌లోని సద్గురు త్యాగరాజ రామాలయం, బుధవా రపేటలోని ఈశ్వర ఆంజనేయ స్వామి ఆలయం, గణేశ్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం, అశోక్‌నగర్ కేసీ కెనాల్ సమీపంలోని శివరామాలయం, మామిదాలపాడులోని సీతారామాంజ నేయ స్వామి ఆలయం, కల్లూరు రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు.

● నగరంలోని నెహ్రూరోడ్డులోగల పుట్టపర్తి సత్యసాయి మందిరంలో బుధ వారం రాత్రి సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు నరసింహ శాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో డాక్టర్ రవిబాబు, డాక్టర్ శృతి, డాక్టర్ సూర్యనారాయన, సుజాత దంపతులు వధూవరుల పక్షాన ఉంటూ కల్యాణ తంతులో పాల్గొన్నారు. సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మాకా అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ప్రజల కష్టాలు తీరాలని శ్రీరాముడిని కోరుకున్నా: టీజీ భరత్

కర్నూలు(అర్బన్): ప్రజల కష్టాలు తీరాలని శ్రీరాముడిని కోరుకున్నానని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని కొత్తపేట కోదండ రామస్వామి ఆలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం షరాఫ్ బజార్, పాతబస్టాండ్, మించిన్ బజారు. పూలబజారు, దండగేరి, పెద్ద పడఖానా, బాపూజీ నగర్, బుధవారపేట, శ్రీరామ్ నగర్, బీ క్యాంప్, విజ్ఞాన్ మందిర్, అరోరానగర్, రాజరాజేశ్వరి ఆయలయం, సీతారామ్‌నగర్, పాతబస్టాండ్‌లోని ఆలయాలను టీజీ భరత్ సందర్శించారు. అక్కడ నిర్వహించిన సీతాముల కల్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనతరం భక్తులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో బీజేపీ ఇన్‌చార్జి సురేష్ ప్రకాష్, జనసేన ఇన్‌చార్జి హర్షద్ పాల్గొన్నారు.

కల్లూరు: శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న గౌరు దంపతులు: పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరుచరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి బుధవారం శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. కల్లూరు అర్బన్ 19వ వార్డు ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయీస్ కాలనీలోని అభయాంజనేయస్వామి, సోమనాథేశ్వరస్వామి ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో గౌరు వెంకటరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. 41వ వార్డు వీకర్‌సెక్షన్ కాలనీలోని సీతారామాలయంలో పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరిత శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ భక్తబృందం గౌరు చరితను సన్మానించారు. అనంతరం గౌరు దంపతులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, జనార్ధన్‌ఆచారి, నాగేశ్వరావు, ప్రభాకర్‌యాదవ్ పాల్గొన్నారు.

● 32వ వార్డు శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు.

● నగరంలోని గుత్తి పెట్రోల్‌బంక్ సమీపంలోని సూర్యనారాయణస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం కమనీయంగా జరిగింది. బుధవారం ఆలయ ధర్మకర్తలు మండలి, ట్రస్టీ టి.శివరామకృష్ణ ఆధ్వర్యంలో భక్తులు కల్యాణో త్సవంలో పాల్గొన్నారు. ప్రదాన కళ్యాణకర్తగా రమేష్‌బాబు నాగమణి, వెంకటేష్ తులసీ, గోపాల్‌శెట్టి ప్రతిభ దంపతులు వ్యవహరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

ఓర్వకల్లు: మండలంలోని ఓర్వకల్లు, కన్నమడకల, పూడిచెర్ల, నన్నూరు, లొద్దిపల్లె, మీదివేముల, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, హుశేనాపురం, ఎన్.కొంతలపాడు, కాల్వబుగ్గ, కొమ్ముచెరువు తదితర గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితులు సీతారా ముల విగ్రహాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. ఈసందర్భంగా భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు. ఓర్వ కల్లు చెన్నకేశవస్వామి ఆలయంలో ఈవో మద్దిలేటి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. గ్రామ పెద్దలు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే హుశే నాపురంలో సీతారాముల కల్యాణోత్సవం అర్చకులు రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో జరిగింది. స్వామి, అమ్మవార్ల విగ్రహాలను పల్లకిలో ఉంచి వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రంగనాథగౌడు, ఉప సర్పంచ్ నాగేశ్వ రమ్మ, గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి, పెద్దయ్య, కృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డి, శశిదర్ రెడ్డి, గొల్ల నాగరాజు, రామసుందర్ రెడ్డి, రమేష్, రాముడు, భాస్కర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

సి.బెళగల్: మండలంలోని మారందొడ్డి, సి.బెళగల్, గొల్లలదొడ్డి, పల్దొడ్డి, ముడుమాల, గుండ్రేవుల, సంగాల తదితర గ్రామాల్లో శ్రీరామ నవమిని పురస్క రించుకుని సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్వామి వారిని వీధుల్లో ఊరేగించారు.

కోడుమూరు: శ్రీరామ నవమి పురస్కరించుకొని స్థానిక సీతారాములస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణానికి పట్టణ ప్రజలు తరలివచ్చారు. కార్యక్ర మంలో జీతూరి నాగరాజు, పులిమామిడి వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, జీతూరి రవికుమార్, వెంకటరమణ దగుడు వీరన్న పాల్గొన్నారు.

కోడుమూరు(రూరల్): మండలంలోని అమడగుంట్ల, ప్యాలకుర్తి, క్రిష్ణా పురం, వర్కూరు, పులకుర్తి గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతా రాముల కల్యాణం నిర్వహించారు. అమడగుంట్లలో ప్రభపై సీతారాముల ఉత్సవమూర్తులను ఉంచి మేళతాళాల మధ్య లాగారు. వర్కూరులో శ్రీరా ముని రథోత్సవం నిర్వహించారు.

గూడూరు: పట్టణంలోని వాల్మీకి ఆలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీతా రాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. వాల్మీకీ సంఘం పెద్దలు, యువకుల, మహిళలు పాల్గొన్నారు.

● గూడూరు నగర పంచాయతీ పరిధిలోని సీతారాములవారి ఆల యంలో సీతారాముల కల్యాణం జరిగింది. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎల్ వెంకటేశ్వర్లు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు


నెహ్రూ రోడ్డులోని సత్యసాయి మందిరంలో కొలువైన ఉత్సవమూర్తులు


అన్నదానం చేస్తున్న గౌరు వెంకటరెడ్డి


సీతారాములకు పూజలు చేస్తున్న గౌరు చరిత


కోడుమూరులో..


హుశేనాపురంలో..


కల్యాణ వేడుక నిర్వహిస్తున్న అర్చకుడు నరసింహ శాస్త్రి


కోడుమూరు మండలం అమడగుంట్లలో ప్రభోత్సవం


గూడూరులో..

ఆడపిల్లలను కాపాడుకోవాలి

కర్నూలు(హాస్పిటల్), ఏప్రిల్ 17: ఆడపిల్లలను కాపాడుకోవాలని డీఎంహెచ్‌వో వై.ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం కర్నూలు ప్రభుత్వ సుపత్రి ఆవరణలోని మహిళా ప్రాంగణంలో ఆశా కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి డీఎంహెచ్‌వో ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. లింగ వివక్షత నిర్మూలన, గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం (పీసీపీఎన్‌డీటీ) గురించి ఆశా కార్యకర్తలు అవగాహన పెంచుకోవాల న్నారు. సమీక్షలో డీఎంహెచ్‌వో ఇందిర, డెమో, ప్రమీలదేవి, హెచ్ఈఈవో శ్రీనివాసులు, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కళాకారుల సేవలు వినియోగించుకోండి

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 17: సార్వత్రిక ఎన్నికల్లో కళాకారుల సేవలు విని యోగించుకోవాలని సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పి.హనుమంతరావు చౌదరి కోరారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయం లో పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డిని ఆయన కలిసి వినతిపత్రం అందజే శారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేయాలన్నారు. తిక్కారెడ్డికి సాంస్కృతిక విభాగం సెక్రటరీ కౌలుట్లయ్య, ఉపాధ్యక్షుడు రమణ మహర్షి, లక్ష్మీపద్మ చౌదరి కలిసి అభినందనలు తెలిపారు.

తోట త్రిమూర్తులను వైసీపీ నుంచి బహిష్కరించాలి

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 17: శిరో ముండనం కేసులో శిక్ష పడిన తోట త్రిమూర్తులను వైసీపీ నుంచి బహిష్కరించాలని టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు పెరపోగు చిన్న మారెన్న డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని అన్నారు. జగన్‌పా లనలో 185 మంది దళితులపై హత్యలు, హత్యాచారాలు జరిగాయి. అనేక దళితుల పథకాలు రద్దుచేయడమే కాక తీవ్ర అన్యాయం చేశారన్నారు.

ఓర్వలేకనే విష ప్రచారం

కోడుమూరు, ఏప్రిల్ 17: కోడుమూరు నియోజకవర్గంలో టీడీపీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక జగన్ పత్రిక విష ప్రచారం చేస్తున్నదని టీడీపీ కర్నూలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు కేఈ మల్లికార్జునగౌడ్ అన్నారు. కోడుమూరులో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న కోడుమూరు పట్టణంలో జరిగిన భారీ టీడీపీ ర్యాలీని జీర్ణించుకోలేని జగన్ పత్రిక తప్పుడు కథనాలకు పాల్పడుతున్నదన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి తమిళనాడులోని వేళాంగిణికి వెళ్లారని, దీన్ని జగన్ పత్రిక తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు.

స్లైడింగ్ ఆప్షన్‌కు వినతి పత్రాలు

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 17: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో (డా. బీఆర్ అంబేడ్కర్)లలో 5వ తరగతి చదవడానికి మొదటి జాబితాలో ఎంపిక కాని విద్యార్థులు వేరే పాఠశాలలో ప్రవేశం పొందడానికి విద్యార్థుల నుంచి స్లైడింగ్ ఆప్షన్‌కు వినతి పత్రం స్వీకరిస్తున్నట్లు ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి బుధవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తాము ఎంపికైన పాఠశాల ప్రిన్సిపాల్ నుంచి ఏ పాఠశాలకు ప్రవేశం కావాలో వినతి పత్రం సమర్పించాలన్నారు

ఒక్క అవకాశం ఇవ్వండి

కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 17: ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ కోరారు. బుధవారం నగరంలోని 24వ వార్డు లక్ష్మీనగర్, మద్దూర్ నగర్‌లలో టీజీ భరత్ భరోసాయాత్ర నిర్వహించారు. కర్నూలును అభివృద్ధి చెసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానని, తనను గెలిపిస్తే ప్రజలందరికీ మేలు చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాల నలో కర్నూలులో ఎక్కడ చూసినా సమస్యలనే కనిపిస్తున్నాయని మండి పడ్డారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీరు సమ యానికి రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

● టీజీ భరత్‌కు ఘన స్వాగతం - టీజీ భరత్ భరోసా యాత్ర పేరుతో లక్ష్మీనగర్‌లో పర్యటించిన ఆయన ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రవణమ్మ, సీనియర్ నాయకులు స్వామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బషీర్, జనసేన ఇన్‌చార్జి హర్షద్, టీడీపీ నాయకులు లక్ష్మణ్‌రావు, ఆర్జా రామక్రిష్ణ, పర్వీనీసా, ఉపేంద్ర, విశ్వనాత్, సునీల్, ఎలప్ప, గుణ, షేక్షా, భాను, జ్యోతి, పవన్, టీడీపీ సీనియర్ నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.


భరోసా యాత్రలో టీజీ భరత్

టీడీపీలో చేరిన గూడూరు వైసీపీ నాయకులు


టీడీపీలో చేరిన వారితో విష్ణువర్ధన్‌రెడ్డి

కర్నూలు(రూరల్), ఏప్రిల్ 17: గూడూరు పట్టణానికి చెందిన లక్ష్మీదేవమ్మ సహా 40మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం కర్నూలులో టీడీపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కోడుమూరులో గెలిచేది టీడీపీ అని ఆ విషయం జీర్ణించుకోలేక కొందరు వైసీపీ నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో చేరిన వారిలో శివ, మద్దిలేటి, దస్తగిరి, రాములు, బాబు, కర్ణ నాయుడు, శ్రీనివాసులు, నాగరాజు, అయ్యన్న, సుధాకర్, సోమప్ప, సుంకన్న, కృష్ణ ఉన్నారు. నాయకులు రామాంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

● గూడూరు మండలం మునగాల గ్రామానికి చెందిన దాదాపు 30మంది కలిసి విష్ణువర్ధన్‌రెడ్డి, బొగ్గుల దస్తగిరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇస్తున్నట్లు వారు ప్రకటించారు. మద్దతు తెలిపిన వారిలో ఇస్మాయిల్, హుస్సేన్, ఖాజా, సలీం, జిలాని, హుసేన్ సాహెబ్, రహంతుల్లా, సాధిక్, ముజీబ్, గిడ్డయ్య, రాముడు, మద్దిలేటి ఉన్నారు.

● జిల్లా రజక సంఘం నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి టీడీపీకి సంపూర్ణ మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో లింగమయ్య రాయలసీమ రజక కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యుడు గణేష్, జిల్లా రజక సాధికార కన్వీనర్ జగదీష్, న్యాయవాది శ్రీనివాసులు ఉన్నారు.

5వ తరగతిలో మిగులు సీట్ల భర్తీ

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 17: డా. బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతిలో మిగుల సీట్ల భర్తీకి అభ్య ర్థులు ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా 1:3 నిష్పత్తి ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి తెలి పారు. మొదటి జాబితాలో ఎంపికై ప్రవేశం కాని విద్యార్థులు దిగువ కనబరిచిన మొదటి జాబితాలో ఉన్నవారు హాజరు కావాలన్నారు. ఎస్సీ బాలురకు 44 మార్కుల నుంచి 23 మార్కుల వరకు, ఎస్టీ బాలురకు 40 మార్కుల నుంచి 25 మార్కుల వరకు, బీసీ బాలు రకు 47 మార్కుల నుంచి 45 మార్కుల వరకు, ఓసీ బాలురకు 46 నుంచి 44 మార్కుల వరకు బీసీ-ఈ బాలురకు 17 నుంచి 14 మార్కుల వరకు పొందిన వారికి ఈ నెల 26న చిన్నటేకూరులో కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. అలాగే బాలికలకు 47 నుంచి 18 మార్కులు, ఎస్సీలకు 37 నుంచి 19, బీసీలకు 47 నుంచి 42, ఓసీ బాలికలకు 47 నుంచి 36 వరకు వచ్చిన వారికి ఈ నెల 29న దిన్నెదేవరపాడు గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ జరుగు తుందన్నారు. ఈ కౌన్సిలింగ్ ఉదయం 8.30 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. అభ్యర్థులు మెరిట్‌కార్డు, ఆధార్‌కార్డు నకలు, రేషన్ కార్డుతో హాజరు కావాలన్నారు.

టీడీపీ జెండా ఎగరేస్తాం

కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి


మాట్లాడుతున్న బొగ్గుల దస్తగిరి

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 17: కోడుమూరులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తామని పార్టీ కోడుమూరు అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం కోడుమూరులో జరిగిన ర్యాలీ విజయవంతం కావడంతో జీర్ణించు కోలేక సాక్షి పత్రికలో తప్పుడు వార్తలు రాస్తూ శునాకానందం పొందుతున్నారని మండిపడ్డారు. ఆ పత్రికపై కోర్టులో కేసు వేస్తామని హెచ్చరించారు. తాను దైవదర్శనానికి వెళితే తనపు తప్పుడు కథనాలు ప్రచురించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. . కోడుమూరు నియోజకవర్గంలో ఇసుక, మైనింగ్, మద్యం మాఫియా చేస్తూ కోట్లలో అక్రమంగా దోచుకుంటున్న నాయకుల గురించి ఎందుకు కథనాలు రాయడం లేదన్నారు. టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు డి.జేమ్స్ మాట్లాడుతూ బొగ్గుల దస్తగిరి మనోభావాలు దెబ్బతిసే విధంగా తప్పుడు వార్తలు రాస్తున్న సాక్షి పత్రికపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యువతకు ఉద్యోగాల్లేవు

కోడుమూరు(రూరల్): రాష్ట్రంలో యువతకు ఉద్యోగా ల్లేవని కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం రాత్రి ప్యాలకుర్తి గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు ఆకెపోగు రాంబాబు, టీడీపీ నాయకులు రంగన్న, మహ్మద్‌రఫీ, దోని క్రిష్ణ, లారీ విజయ్, వెంకటేశ్వర్లు, తిమ్మన్న, ఈరన్న, షేక్షావలి, ఆరీఫ్ పాల్గొన్నారు.

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

టీడీపీ గెలుపును ఎవరూ ఆపలేరు

కురువలను గుర్తించిన టీడీపీ

మద్దికెర, ఏప్రిల్ 17: జిల్లాలో కురువ కులస్థులు వేలాది మంది ఉన్నారని, ఏ పార్టీ గుర్తించకపోయినా టీడీపీ వారిని గుర్తించిందని, కురువలంతా ఐక్యంగా టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కే రంగస్వామి, సహాయ కార్యదర్శి దేవేంద్ర పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు జమేదార్ రాజన్న యాదవ్, జిల్లా టీడీపీ కురువ సంఘం సాధికారికత కన్వీనర్ ఎస్.లక్ష్మినారాయణ కలిసి వారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. టీడీపీ కర్నూలు పార్లమెంటులో బీసీలకు అత్యధికంగా సీట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. టీడీపీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంచలింగాల నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు గెలుపు కోసం ప్రతి కురువ కులస్థుడు పని చేయాలని కోరారు. టీడీపీ బీసీల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గుర్తించుకోవాలన్నారు. కురువ సంఘం జిల్లా నాయకులు కేసీ నాగన్న, ఎల్లయ్య, తౌడు శ్రీనివాసులు, గడ్డం రామాంజులు, టైలర్ హరి, గుడి ఎల్లప్ప, తదితరులు ఉన్నారు.

ఎట్టకేలకు పనులు మొదలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మద్దికెర, ఏప్రిల్ 17: మద్దికెర గ్రామ శివారులోని బొజ్జనాయునిపేటకు వెళ్లే దారిలో మూడు నెలల కిందట వైసీపీ నాయకులు ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి పునాదులు తవ్వి వదిలేసిన విషయం తెలిసిందే. ఈ నెల 15వ తేదీన ఆంధ్రజ్యోతిలో "తవ్వారు.. వదిలేశారు" శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించిన సదురు కాంట్రాక్టర్లు ఎట్టకేలకు పనులు మొదలు పెట్టారు. బుధవారం ఉదయం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్ ఆ ప్రాంతంలో వెంటనే పనులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతం చేస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రోడ్డుకు అడ్డంగా ఉన్న కంకరను తొలగించారు.

కమ్యూనిస్టులను గెలిపించండి : సీపీఐ

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 17: కష్ట జీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని పత్తికొండ సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్య ప్రజలను కోరారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉపాధి పనుల కోసం వెళ్లిన కూలీలతో సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పేదలు, కష్టజీవుల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, అలాంటి పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపించి చట్టసభలోకి పంపితే ప్రజల వాణిని వినిపిస్తారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను ఆదరించి పత్తికొండ బరిలో నిలిచిన తనకు ఓటువేసి గెలిపించాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహేబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ నాయకులు నెట్టికంటయ్య, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : డీసీసీ

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 17: సార్వత్రిక ఎన్నికల అనంతరం కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని డీసీసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తుగ్గలి మండల వైస్ ప్రెసిడెంటుగా రామకృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ భీమన్న నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్‌బాబు వారిని అభినందించారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు.

వైసీపీలో వర్గ పోరు

దేవనకొండ, ఏప్రిల్ 17: మండలంలో వైసీపీలో వర్గపోరు కొనసాగుతోంది. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆలూరు వైసీపీ అభ్యర్థి వీరుపాక్షి బుధవారం దేవనకొండలో ప్రచారం చేశారు. ప్రచారం ప్రారంభానికి ముందు స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రచార రథం ఎక్కే సమయంలో నాయకుల మధ్య విభేదాలు బహిర్గతమయ్యాయి. దేవనకొండకి చెందిన నాయకుడు ప్రచార రథంపైకి ఎక్కేందుకు ప్రయత్నిస్తుండంగా కొంతమంది దేవనకొండ వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో నాయకుల మధ్య స్వల్ప వివాదం జరిగింది. ప్రచారంలో ఎడమొహం, పెడమొహంగా కొనసాగారు. ప్రచారానికి మండలంలోని చాలా మంది ముఖ్యమైన నాయకులకు సమాచారం ఇవ్వకపోవడంతో వైసీపీలో ఏమి జరిగినా తమ కెందుకులే అన్నట్లుగా ఉన్నారు.



కేఈ సమక్షంలో పార్టీలో చేరిన శ్రీరంగాపురం వాసులు

తుగ్గలి, ఏప్రిల్ 17: త్వరలో జరగబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపునూ ఎవరూ ఆపలేరని, డ్రామాల జగన్‌కు ఓటుతోనే బుద్ధి చెప్పాలని పత్తికొండ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు అన్నారు. బుధవారం రాతన కొత్తూరులో ఆంజనేయస్వామి నూతన దేవాలయం ప్రారంభోత్సవ వేడుకల్లో కేఈ పాల్గొని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులందరూ చేయి చేయి కలిపి ఆంజనేయస్వామి దేవాలయం నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని, ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, ఈరన్నస్వామి, పాండు, వాల్మీకి సంఘం నాయకులు కోటేశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన శ్రీరంగాపురం గ్రామస్థులు

వెల్దుర్తి : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ.శ్యాంబాబు సమక్షంలో బుధవారం శ్రీరంగాపురం గ్రామస్థులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేఈ.శ్యాంబాబు మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ సీఎం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని పాతాళంలోకి నెట్టారని విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం డ్రగ్స్, గంజాయిలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారన్నారు. మళ్లీ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు నాయుడితోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. టీడీపీలో చేరిన వారిలో కోటేశ్వరయాదవ్, మాజీ ఎంపీటీసీ హనుమంతు, బాల చిన్న రంగస్వామి, మేకల రామచంద్రుడు, శివ, సుధాకర్, రవికుమార్, శేఖర్, రామచంద్రుడు ఉన్నారు.





వైసీపీ జిల్లా కార్యదర్శిని, గూళ్యం వైసీపీ కార్యకర్తలను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న వీరభద్రగౌడ్

వైసీపీ జిల్లా కార్యదర్శి రాంభీం నాయుడు టీడీపీలో చేరిక

ఆలూరు, ఏప్రిల్ 17: వైసీపీ జిల్లా కార్యదర్శి, ఆలూరు మాజీ జెడ్పీటీసీ రాంభీం నాయుడు బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయనకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీకి ఆదరణ పెరుగుతోందని, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున టీడీపీలోకి చేరుతున్నారని అన్నారు.

గూళ్యం వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరిక

ఆలూరు : హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన 80 మంది వైసీపీ, ఇతర పార్టీల కార్యకర్తలు బుధవారం రాత్రి ఆలూరు టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ అభ్యర్థి వీరభద్రగౌడ్ సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి టీడీపీలో ఆహ్వానించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పాల్ రెడ్డి, మల్లప్ప పాల్గొన్నారు.

పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి

గోనెగండ్ల, ఏప్రిల్ 17: టీడీ పీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. బుధవారం టీడీపీ సాంస్కృతి విభాగం జిల్లా ప్రధాన కార్యద ర్శి కౌలుట్లయ్యానాయుడు టీడీపీ జిల్లా కార్యాలయంలో తిక్కారెడ్డిని కలిసి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిక్కారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేసి అరాచక వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతి విభాగం నాయకులు పాల్గొన్నారు.



తిక్కారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న సాంస్కృతిక విభాగం నాయకులు

కల్యాణం కమనీయం

శ్రీరామ నవ మిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా సీతా రాముల ఆలయాల్లో కల్యాణ వేడుకలు కమనీయంగా సాగాయి. సీతారాముల కల్యాణాన్ని వేదపండితులు వైభవంగా నిర్వ హించారు. పలు ప్రాంతాల్లో నాయకులు, ప్రముఖులు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కల్యాణాన్ని తిలకించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆయా ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఒక్కరోజు ముందుగానే ఆలయ కమిటీలు ఆలయాలను విద్యుత్ కాంతులతో శోభాయమానంగా అలంకరించారు. స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలను, బంగారు ఆభరణాలతో అలంకరించారు.





తుగ్గలి, మద్దికెరలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు





మంత్రాలయంలో స్వామి అమ్మవార్ల ఊరేగింపు, ఆదోనిలో సీతారాముల కల్యాణం





పెద్దతుంబళం, పత్తికొండలో సీతారాముల కల్యాణోత్సవ దృశ్యం





నందవరం, ఎమ్మిగనూరులో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న పురోహితులు

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ : ఆర్వో

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్17: అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆర్వో చిరంజీవి తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని ఆర్వో చాంబర్‌లో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకుంటామన్నారు. సెలవు దినాల్లో నామినేషన్లు తీసుకోవడం జరగదన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థి వెంట ఐదు మంది వరకునామినేషన్ కేంద్రంలోకి రావాల్సి ఉంటుందన్నారు. జాతీయ పార్టీలు, గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీలకు ఒక ప్రపోజల్ ఉంటే చాలని, మిగిలిన పార్టీలకు పదిమంది ప్రపోజల్ ఉండాలన్నారు. రూ.10వేల రుపాయల డిపాజిట్‌ను కట్టాల్సి ఉంటుంద, నామినేషన్‌తో పాటు అఫిడవిట్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రెండు ఫొటోలు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. గరిష్టంగా నాలుగు నామినేషన్లు వయవచ్చని తెలిపారు. అలాగే అందరు 100మీటర్ల దూరాన్ని పాటించాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలో మూడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలు చేసిన వారు విత్‌డ్రా చేసుకోవాలనుకుంటే 29వ తేదీ మధ్యాహ్నం 3గంటలలోపు విత్‌డ్రా చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 134 పోలింగ్ కేంద్రాలకు వెబ్‌క్యాస్టింగ్‌కు అనుమతి కోరాము, అనుమతి వస్తే ఏర్పాటు చేస్తాం. ఈ సమావేశంలో తహసీల్దార్ శేషారెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలి : ఎస్పీ

మద్దికెర, ఏప్రిల్ 17: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా వివాదాలకు దూరంగా ఉండి, ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ.జి.కృష్ణకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం.అగ్రహారం గ్రామంలో ఆరు పోలింగ్ కేంద్రాలున్నాయనీ, నాలుగు వేల మంది ఓటు హక్కును వినియోగించుకుంటారనీ తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేదో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదని తెలపారు. పోలింగ్ రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలకు పాల్పడితే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని, లేనిపోని గొడవల్లో తలదూర్చి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. నగదు, మద్యం పంపిణీకి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ రమేష్‌బాబు, వీఆర్వో స్వర్ణలత, పోలీసులు కోదండ, శేఖన్న, తదితరులు ఉన్నారు.



ఎం. అగ్రహారంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

11మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

ఆదోని రూరల్, ఏప్రిల్ 17 : మండల పరిధిలోని బసరకోడుకు చెందిన 11మందిపై బుధవారం ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. గ్రామానికి చెందిన మాదిగ లక్ష్మన్న, మాదిగ రాముడులు అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బుసిరెడ్డి పొలాన్ని గుత్తకు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో బుసిరెడ్డి పొలంలో బోరు వేశారు. తమ పొలం గట్టు వద్ద రాయిని తొలగించారని గొల్ల వీరేష్‌తోపాటు మరో 10మంది కులం పేరుతో దూషించి మంగళవారం రాత్రి దాడి చేశారని తాలుక పోలీసులకు మాదిగ రాముడు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎర్రిస్వామి తెలిపారు. వైసీపీ నాయకులు బుసిరెడ్డి వల్లే ఈ ఘర్షణ చోటు చేసుకొందని గ్రామంలో చర్చ నడుస్తోంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళితుడిని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎరుకుల రవి కుమార్ పరామర్శించారు.

మైనర్ వివాహాన్ని ఆపిన పోలీసులు

పత్తికొండ , ఏప్రిల్ 17 : మండల పరిధిలోని పందికోన గ్రామంలో బాలిక వివాహంపై అందిన సమాచారంతో వివాహాన్ని అడ్డుకుని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సీఐ మురళీమోహన్ తెలిపారు. గ్రామానికి చెందిన బాలిక కస్తూర్బా పాఠశాలలో 9వ తరగతి పూర్తిచేసినట్లు విచారణలో గుర్తించామన్నారు. ప్రస్తుతం బాలిక వయస్సు 17 సంవత్సరాలు కావడంతో చట్టరీత్యా వివాహం చేయడం నేరంగా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చామని పేర్కొన్నారు. బాలికకు మైనార్టీ తీరేవరకు వివాహాన్ని వాయిదా వేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. వివాహాన్ని వాయిదా వేస్తామని తల్లిదండ్రుల వ్యక్తిగత పూచీతో వారిని ఇంటికి పంపామని వివరించారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే గ్రామంలో ఉండే అంగన్‌వాడీ సెంటర్, మహిళాపోలీసు లేక పోలీసుస్టేషన్ లేక ఐసీడీఎస్ అధికారులకు తెలియచేయాలని సీఐ సూచించారు.

చికిత్సపొందుతూ బాలుడి మృతి

పత్తికొండ, ఏప్రిల్ 17 : స్థానిక కొండగేరికి చెందిన విజయ్ (13) తేలుకాటుకు గురై కర్నూలు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ కోలేకోలేక బుధవారం మృతిచెందాడు. చక్కరాళ్ల రహదారిలో నివసిస్తున్న చాకిపరమేశ్, పార్వతి దంపతుల కుమారుడు విజయ్ ఈ నెల 2వ తేదీ తల్లిదండ్రులతో కలసి పొలం పనులకు వెళ్లి తేలుకాటుకు గురయ్యాడు. పత్తికొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయ్‌ను కర్నూలుకు తరలించారు. చికిత్సపొందుతూ కోలుకోలేక మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రాఘవేంద్రుడి సన్నిధిలో ఉడిపి పీఠాధిపతులు



బృందావనాన్ని దర్శించుకుంటున్న పీఠాధిపతులు

మంత్రాలయం, ఏప్రిల్ 17 : రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటకలోని ఉడిపి పలిమారు మఠం పీఠాధిపతులు విద్యాధీశ తీర్థులు, విద్య రాజేశ్వర తీర్థులు బుధవారం మంత్రాలయానికి వచ్చారు. ఇరువురు పీఠాధిపతులకు పూర్ణకుంభంతో పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు, మఠం అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు, శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐ పీ నరసింహ మూర్తి, ద్వారపాలక అనంతస్వామి, ప్రకాష్ ఆచార్, అప్రమేయ ఆచార్, విద్యపీఠం ప్రిన్సిపాల్ రమణరావు పాల్గొన్నారు.

మూలరాములకు మహాభిషేకం : శ్రీమఠంలోని మూలరాములు, జయరాములు, దిగ్విజయరాములకు పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు మహాభిషేకం చేశారు. పూర్ణబోధ పూజామందిరంలో విశాలమైన వెండి మండపంలో అలంకరించిన స్వర్ణ మండపంలో సంస్థాన పూజల్లో భాగంగా మూలరాములకు ప్రత్యేక మహాభిషేకం నిర్వహించారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం : మంత్రాలయంలోని పాత ఊరిలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. బాజాభజంత్రీలతో దేవతామూర్తులను పల్లకీలో ఉంచి గ్రామ వీధుల గుండా ఊరేగించారు.

సామాజికవర్గాల పెద్దలతో పార్థసారధి భేటి



డాక్టర్ పార్థసారధిని సన్మానిస్తున్న వీరశైవులు

ఆదోని టౌన్, ఏప్రిల్ 17: ఆదోని అభివృద్ధి కోసం అందరి సహకారం తనకు అందించాలని టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ పార్థసారధి కోరారు. మంగళవారం పట్టణంలోని స్వకులశాలియ సమాజ్ మాజీ అధ్యక్షుడు సాకరే మారుతి రావు, వీరశైవ సామాజిక వర్గం పెద్దలు గూళ్యం శివ రుద్రప్పలతో టీడీపీ నాయకులు మదిరే భాస్కర్ రెడ్డి, గుడిసె కృష్ణమ్మ, శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రలతో కలిసి భేటీ అయ్యారు. తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య వేధిస్తోందని, ఉన్న భారీ పరిశ్రమలు మూతపడి, ఉపాధి లేక, నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి స్థానికులను వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి మద్దతుతో తాను గెలిచి పట్టణంలో నెలకొన్న అన్ని సమస్యలను తీరుస్తానని, అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న సాయిప్రసాద్ రెడ్డి ఏం చేసారని ప్రశ్నించారు. స్వకులసాళి సమాజ్ మాజీ అధ్యక్షుడు సాకరే మారుతిరావు, వీరశైవ సంఘం పెద్దలు గూళ్యం శివరుద్రప్ప, కన్నె శివమూర్తి తమ మద్దతు ప్రకటించారు. కన్నె కళ్యాణ్ కుమార్, కన్నె జగదీష్, ఎండీ భద్రీనాథ్, రసాలే గోవింద రావు పాల్గొన్నారు.

రాజ్యాంగం మారిస్తే పుట్టగతులుండవ్




అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో దళిత సంఘాల నాయకులు

పెద్దకడుబూరు, ఏప్రిల్ 17: అంబేడ్కర్ రచించిన దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తే రాజకీయ పుట్టగతులు ఉండవని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దేవ సహాయం, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోనే కంబదహాల్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ చైతన్య, అంబేడ్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్నతో కలిసి వారు మాట్లాడారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తామంటున్న ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మారుస్తామని అనుచితంగా వ్యాఖ్యానించిన వ్యక్తిని దేశ ద్రోహం కింద ఎందుకు చర్యలు తీసుకోలేదో ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ సభకు గ్రామ దళిత నాయకుడు ఎం ఆనంద రాజు అధ్యక్షత వహించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఊర్ధయ్య అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఆలూరును తీర్చిదిద్దుతా

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



'ఆలూరు అంటే గుర్తుకొచ్చేది కరువు.. వలస. ఏ పల్లెకు వెళ్లినా తాగునీరు అందక గొంతెండుతోందని మహిళలు చెబుతారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. చెంతనే ఎల్లెల్సీ ఉన్నా.. వారానికి ఒకటి రెండు రోజులు కూడా శుద్ధి చేసిన తాగు నీరు అందడం లేదు. ప్రజలు సమస్యలు వింటుంటే, వారి బాధలు చూస్తుంటే.. ఇన్నేళ్లుగా పాలకులు ఏం చేశారనే ఆవేదన కలుగుతోంది. టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉంటూ నాటి సీఎం చంద్రబాబును ఒప్పించి వేదవతి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. రూ.1,942.80 కోట్లు మంజూరు చేయించి పనులు చేపడితే ఈ ప్రభుత్వం ఆపేసింది. ఈ పనులు పూర్తి చేసి ఉంటే లక్ష ఎకరాలకు సాగు నీరు, 139 గ్రామాలకు తాగునీరు అంది ఉండేది. వైసీపీ ప్రభుత్వం వెనుకబడి ఆలూరు నియోజకవర్గానికి శాపంగా మారింది. మీ ఓటుతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపితే ఆలూరును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా' అంటున్నారు ఆలూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్. 'పదవులు ఉన్నా లేకున్నా ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేశాను. ప్రతి పల్లెలో సమస్యలు.. అక్కడి పరిస్థితులపై నాకు సంపూర్ణ అవగాహన ఉంది. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఆశయంగా ముందుకు వెళ్తాను. వేదవతి, నగరదోణ ప్రాజెక్టులు పూర్తి చేస్తాను. వాటర్ గ్రిడ్ ద్వారా పల్లె పల్లెకు శుద్ధి చేసిన నీరు.. ఇంటింటికి కుళాయి అందించే బాధ్యత తీసుకుంటా. సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంటికి అందిస్తాను. గ్రామీణ రోడ్లు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెడతాను. ఎల్లెల్సీ నీటి వాటా రాబట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వెనుకబడిన ఆలూరును అభివృద్ధి పథంలో నడిపిస్తాన'ని ఆంధ్రజ్యోతి ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో టీడీపీ అభ్యర్థి బి. వీరభద్ర గౌడ్ వెల్లడించారు. ఆ విశేషాల్లోకి వెళితే..

- కర్నూలు, ఏప్రిల్ 17 (ఆంధ్రజ్యోతి)/ఆలూరు

- వైసీపీ నిర్లక్ష్యంతో అసంపూర్తిగా వేదవతి, నగరదోణ ప్రాజెక్టులు
- తాగునీటి సమస్యతో అల్లాడుతున్న పల్లెసీమలు
- సాగు, తాగునీటికి తొలి ప్రాధాన్యత
- పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి
- గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇంటింటికి కుళాయి, పక్కా ఇళ్లు
- టీడీపీ, బీజేపీ, జనసేన సమన్వయంతో విజయం సాధిస్తాం
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆలూరు టీడీపీ అభ్యర్థి బి. వీరభద్రగౌడ్




ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్

● ఆంధ్రజ్యోతి ప్రతినిధి : ఆలూరు టీడీపీ అభ్యర్థిగా అధినేత చంద్రబాబు మరో అవకాశం ఇచ్చారు. ఎలా ఫీల్ అవుతున్నారు...?.

● **టీడీపీ అభ్యర్థి బి. వీరభద్రగౌడ్ :** ఆ ఆనందం మాటల్లో చెప్పలేను. ఇక్కడ టికెట్ కోసం చాలా మంది ప్రయత్నించారు. వీరభద్రగౌడ్ గెలుస్తారనే సర్వేలు ఆధారంగా నన్ను ఎంపిక చేశారు. ఆలూరు కోటపై పసుపు జెండా ఎగుర వేస్తాం.. అధినేత చంద్రబాబు నమ్మకాన్ని నిలబెడతాం.

● ఓటరు తీర్పుకు కౌంట్‌డౌన్ మొదలైంది.. ప్రచారం ఎలా సాగుతోంది.

● **గౌడ్ :** 2014 - 2019 మధ్యలో నియోజకవర్గం ఇన్‌చార్జిగా నిత్యం ప్రజల మధ్యనే ఉన్నాను. ఆ తరువాత పదవి లేకపోయినా అధినేత చంద్రబాబు ఆశయన సాధన కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేశాను. అదే బాగా కలసి వచ్చింది. సమయంలో తక్కువగా ఉన్నా.. ఏ గ్రామానికి వెళ్లినా మా గౌడ్ వచ్చారు అంటూ ప్రజలు ఆదరిస్తున్నారు. అక్కున చేర్చుకుంటున్నారు. ఆరు మండలాల్లో ప్రచారం జోరు పెంచాం. 2.76 లక్షల ఓటర్లు ఉన్నారు. అందరికి కలిసేందుకు అలుపెరుకుండా ప్రచారం చేస్తున్నాం.

● దొంగ ఓట్లు.. బోగస్ ఓట్లను ఎలా కట్టడి చేస్తారు?

● **గౌడ్ :** వైసీపీ నాయకులు అక్రమ మార్గంలో గెలవాలనే దురుద్దేశంతో బోగస్ ఓట్లు చేర్పించారు. వాటిని గుర్తించి ఇప్పటికే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.
దొంగ ఓట్లు గుర్తించి ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి కట్టడి చేశాం. సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎన్నికల అధికారులను కోరాం.

● వలంటీర్లను ఎలా కట్టడి చేస్తారు?

● **గౌడ్ :** వైసీపీ నాయకులకు ప్రజల్లో బలం లేదు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. వలంటీర్లతో ఓటర్లను భయపెట్టి ఎన్నికల్లో అధికార వైసీపీ లబ్ధి పొందాలని చూస్తున్నది. వలంటీర్ల వ్యవస్థపై మాకు వ్యతిరేకత లేదు. టీడీపీ అధికారంలోకి వస్తే వారికి గౌరవమైన స్థానం కల్పించి నెలకు రూ.10 వేలు ఇస్తామని మా అధినేత చంద్రబాబు ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. వలంటీర్లను ఒకటే కోరుకుంటున్నాను.. మీ ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా వైసీపీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దు.. మా ప్రభుత్వం వచ్చాక న్యాయం చేస్తాం. ఏ గ్రామంలోనైనా వలంటీర్లు వైసీపీ ఏజెంట్లుగా మారి పని చేస్తే మా కార్యకర్తలు ధీటుగా కట్టడి చేస్తారు.

● సమయం తక్కువ ఉంది.. ప్రచారం ఎలా సాగుతోంది..?

● **గౌడ్ :** నేను ముందే చెప్పాను. పదవి ఉన్నా లేకపోయినా పదేళ్లుగా ప్రజల మధ్యలో ఉండడం వల్ల ఏ గ్రామానికి వెళ్లినా ఆదరిస్తున్నారు. 2014లో గౌడ్‌కు అన్యాయం జరిగింది. ఈ సారి తప్పక గెలిపించుకుంటామని స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వస్తున్నారు. టీడీపీ పైన, నాపైన ప్రజలు చూపుతున్న అభిమానం మరవలేనిది. వారిని చూస్తే కళ్లలో ఆనందభాష్పాలు రాలుతున్నాయి. జగన్ పాలన విధానాలతో పాతికేళ్ల వెనక్కి పోయిన రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలంటే మళ్లీ చంద్రబాబు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఏ పల్లెకు వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారు.

● పల్లెల్లో ఎలాంటి సమస్యలు మీ దృష్టికి వస్తున్నాయి..??

● **గౌడ్ :** ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హొళగుంద, హాలహర్వి, దేవనకొండ మండలాల్లో ఏ గ్రామానికి వెళ్లినా ప్రధానమైన సమస్య తాగునీరు. ఆ తరువాత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పేదలకు ఇంటి స్థలం, పక్కా ఇళ్లు, సాగునీరు లేక కరువుతో తల్లడిల్లుతున్న కష్టజీవులు.. ఇవే ప్రధానంగా నా దృష్టికి వచ్చాయి. ఉద్యోగ అవకాశాలు లేని యవతరం కనిపించింది. జింకల సమస్య వల్ల పంటలు నష్టపోతున్నామని రైతులు వివరిస్తున్నారు.

● ఈ ఎన్నికల్లో విజయ వ్యూహాలు ఏమిటి...?

● **గౌడ్ :** టీడీపీ ప్రధానంగా హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ వరాలు నా విజయ అస్త్రాలు. ఓ వైపు గ్రామాల్లో అభివృద్ధి.. మరో వైపు ప్రజా సంక్షేమం. రెండింటిని సమానంగా ముందుకు తీసుకువెళ్తాను. నా సోదరుడు దివంగత కుమార్ గౌడ్ ఇద్దరు కలిసి గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేశాం. మహిళా శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1500 (ఇంట్లో ఎందరు ఉంటే అందరికి), మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, అన్నదాత పథకం ద్వారా ఏడాదికి ప్రతి రైతుకు రూ.20 వేలు, ఇంటింటికీ కొళాయి. యువగళం పథకం ద్వారా 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగం రాకపోతే నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, ఇంట్లో చదువుకునే పిల్లలకు ఎందరుంటే ప్రతి ఒక్కరికి రూ.15 వేలు ఇస్తాం. వీటిపై విస్తృత ప్రచారం చేస్తాం. ఓటర్లను ఒప్పించి విజయం సాధిస్తాం. ప్రజలు కూడా గౌడ్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చి గెలిపించాలని సిద్ధంగా ఉన్నారు.



● ఆ సమస్యల పరిష్కారానికి మీ వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటి ?

● **గౌడ్ :** భవిష్యత్తుకు గ్యారెంటీ.. బాబు ష్యూరిటీలో భాగంగా అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటి ఇంటింటికి కుళాయి. జూన్ 4 తరువాత రాష్ట్ర సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తారు. ఎమ్మెల్యేగా నేను అసెంబ్లీ అడుగు పెట్టడం ఖాయం. ఆరు మండలాల్లో ఏఏ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందో సర్వే చేయించి వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతిపల్లెకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటాను.
అదే క్రమంలో గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులు ఎక్కువగా తీసుకొచ్చే రహదారులు, సీసీ రోడ్లు నిర్మిస్తాను. అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇంటి స్థలం, పక్కా ఇల్లు కట్టించే బాధ్యత తీసుకంటాను. యువతకు ఉపాధి కల్పించే దిశగా ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుపై అధ్యయనం చేయించి ఆ మేరకు ముందుకు వెళ్తాను. జింకల సమస్యపై దృష్టి సారిస్తాను.



● వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం.. మీరు ఎమ్మెల్యేగా ఎలాంటి అభివృద్ధి చేస్తారు..?

● **గౌడ్ :** 1 టీడీపీ ప్రభుత్వం లక్ష ఎకరాలకు సాగు నీరు, 139 గ్రామాలకు తాగు నీరు ఇవ్వాలని రూ.1,942 కోట్లలో వేదవతి ప్రాజెక్టు చేపడితే వైసీపీ ప్రభుత్వం పనులు ఆపేసింది. వేదవతి, నగరడోణ ప్రాజెక్టులు పూర్తికి కృషి చేస్తా

☛ నియోజకవర్గ కేంద్రం ఆలూరులో ప్రధానంగా తాగునీటి సమస్య ఉంది. అదనంగా ఎస్ఎస్ ట్యాంక్ నిర్మించి రోజు తాగునీటి సరఫరా, ఇంటింటి కుళాయి ఇచ్చే బాధ్యత తీసుకుంటాను. ఎల్లెల్సీ, హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులు నింపి సాగు, తాగునీరు అందిస్తా.

☛ హంద్రీనవా ప్రాజెక్టులో భాగంగా పందికోన రిజర్వాయర్ కింద దేవనకొండ మండలంలో 45 వేల ఎకరాలక సాగునీరు అందాల్సి ఉంది. వైసీపీ ప్రభుత్వం కాలువలు అసంపూర్తిగా వదిలేసింది. టీడీపీ ప్రభుత్వం రాగానే చంద్రబాబును ఒప్పించి నిధులు తెప్పించి అసంపూర్తి పనులు పూర్తి చేస్తాను. అలాగే.. హంద్రీ నీవా కాలువ ద్వారా చెరువులు నింపే పనులు చేపడతా.

☛ ఎల్లెల్సీకి అనుబంధంగా నిర్మించిన బాపురం ఎస్ఎస్ ట్యాంక్ సామర్థ్యం పెంచి గ్రామాల్లో రోజు తాగునీరు ఇచ్చేలా కృషి చేస్తా.

☛ ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునికీకరిస్తా.

☛ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పక్కా భవనం నిర్మించి విద్యార్థులకు అండగా నిలుస్తాను.

☛ ఆరుమండలాల్లో గ్రామాలకు రహదారులు, సీసీ రోడ్లు నిర్మిస్తా.

☛ ఆలూరులో అసంపూర్తిగా ఆగిపోయిన ట్రాఫిక్ సమస్యకు కారణమైన జాతీయ రహదారి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తాను.

☛ పర్యాటక కేంద్రంగా దేవరగట్టు మాళమల్లేశ్వర కేంద్రం అభివృద్ధి, రైతులను వేధిస్తున్న జింకల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా.


దివ్యాంగురాలి సమస్య తెలుసుకుంటున్న వీరభద్రగౌడ్



● యువనేత లోకేశ్ పాదయాత్ర సమయంలో ఎలాంటి సమస్యలు మీ దృష్టికి వచ్చాయి..? వాటి పరిష్కార చర్యలేమిటి?

● **గౌడ్ :** మా యువనేత లోకేశ్ పాదయాత్ర సమయంలో ప్రధానంగా తాగునీరు, సాగునీరు, కరువు, వలసలు వంటి సమస్యలు వచ్చాయి. రోడ్లు లేని గ్రామాలు కళ్లారా చూశారు. వీటి పరిష్కారానికి వేదవతి ప్రాజెక్టు పూర్తి చేయడమే. సూపర్ సిక్స్, బీసీ డిక్లరేషన్, రాయలసీమ డిక్లరేషన్ పక్కా అమలు చేసి పాదయాత్రలో మా దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తాం. యువనేత లోకేశ్ కూడా వీటిపై ప్రత్యేక దృష్టి సారించారు.



● జగన్ ప్రభుత్వం వేదవతి, నగరడోణ ప్రాజెక్టులు, అండర్ గ్రౌండ్ డ్రెయిన్ పనులు అసంపూర్తిగా వదిలేసింది. మీరేమంటారు?

● **గౌడ్ :** ఆలూరు నియోజకవర్గ కరువు, వలసలు శాశ్వతంగా నివారించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో టీడీపీ ప్రభుత్వంలో నాటి సీఎం చంద్రబాబు వేదవతి ప్రాజెక్టు మంజూరు.. టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెట్టారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయి. రూ.11 కోట్లతో ఆలూరులో కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడితే అవి కూడా అసంపూర్తిగా ఆగిపోయాయి. నేను ఎమ్మెల్యేగా గెలవగానే తొలి ప్రాధాన్యతగా వీటిని చేపట్టి పూర్తి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను.


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న గౌడ్

● టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు. ఆ లోటును ఎలా భర్తీ చేస్తారు?

● **గౌడ్ :** టీడీపీకి బలమైన నాయకత్వం, కార్యకర్తలు ఉన్నారు. నాయకులు పార్టీలు మారడం అన్నది వారి వ్యక్తిగతం. ఎన్టీఆర్ స్ఫూర్తి.. చంద్రబాబు విజన్.. యువనేత లోకేశ్ ఆలోచన.. ఆవేశం కలగలిపి శక్తివంతంగా తయారైన కార్యకర్తలే నాకు కొండంత బలం. ఎక్కడికి వెళ్లినా ఆప్యాయంగా పలకరిస్తున్నారు. టీడీపీని గెలిపించుకోవాలి.. చంద్రబాబును సీఎం చేయాలి అనే లక్ష్యంగా పసుపు సైన్యం ముందుకు కదులుతోంది. అదే క్రమంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలు.. సీఎం జగన్ విధ్వంస పాలన పైన ప్రజలు విరక్తి చెందారు. ఆలూరు, హొళగుంద, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, దేవనకొండ మండలాల్లో నాయకులను సమన్వయం చేసుకుంటూ సమష్టిగా ముందుకెళ్తాం. ఆలూరులో విజయం సాధిస్తాం.

● రాజకీయాల్లోకి రావడానికి స్ఫూర్తి ఎవరు...? ఎందుకు రావాలనుకున్నారు..?

● **గౌడ్ :** మాది వ్యాపార కుటుంబం. ఆదోని మార్కెట్ యార్డు కేంద్రంగా పత్తి వ్యాపారం, జిన్నింగ్ పరిశ్రమ నిర్వహిస్తున్నాం. ఎన్టీఆర్ స్ఫూర్తితో మా తండ్రి ముద్దు బసవన్న గౌడ్ రాజకీయాల్లోకి వచ్చారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నాం. నాన్న శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టరుగా పని చేశారు. మా నాన్నే నేను రాజకీయాల్లోకి రావడానికి స్ఫూర్తి. 2014లో, ఈ ఎన్నికల్లో ఆలూరు టికెట్ ఇచ్చిన మా అధినేత చంద్రబాబు రాజకీయాల్లో ప్రోత్సాహం అందించారు. 2014లో ఎన్నికల్లో కేవలం 1,816 ఓట్లు తేడాతో ఓడిపోయాను.


చంద్రబాబుకు బొకే ఇస్తూ..

● మీ బాల్యం, విద్యా వివాహం కుటుంబం వివరాలు చెప్పండి..

● **గౌడ్ :** మా స్వగ్రామం హొళగుంద మండలం బీజీ హళ్లి. వ్యాపారం, పత్తి జిన్నింగ్ పరిశ్రమ నిర్వహణ దృష్ట్యా ఆదోనిలో ఉండాల్సి వచ్చింది. మా ఊరి నుంచి ఆదోనికి 25 కి.మీలకు మించి లేదు. నా విద్యాభ్యాసం ఆదోనిలో సాగింది. జవహర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 1-5వ తరగతి, 6 నుంచి 10 తరగతి వరకు వైఎంకే హైస్కూల్, ఇంటర్, డిగ్రీ (బీకాం) ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో సాగింది. ఆ తర్వాత ఎల్ఎల్‌బీ చేశాను. నాన్న ముద్దు బసన్నగౌడ్, మా అమ్మ సావిత్రమ్మ. నేను, కుమార్‌గౌడ్ (లేట్) ఇద్దరు సోదరులం. అక్క లక్ష్మీదేవి, చెల్లెళ్లు ద్రాక్షాయణి, సరోజ, సుజాత ఉన్నారు. నాకు 1991లో పరిమళతో వివాహం జరిగింది. ముగ్గురు సంతానం. ఇద్దరు కూతుర్లు. ఒక కుమారుడు. పెద్ద కూతురు ఆశ గౌడ్, చిన్న కూతురు ఐశ్వర్య, ఇద్దరు డాక్టర్‌లే. గైనకాలజిస్టులుగా ప్రాక్టీసు చేస్తున్నారు. కుమారుడు గిరి మల్లేష్ గౌడ్ ఐపీఎస్ కోసం సివిల్ శిక్షణ తీసుకుంటున్నాడు.




నారా లోకేశ్‌తో వీరభద్రగౌడ్


ప్రచారంలో మాట్లాడుతున్న వీరభద్రగౌడ్


ప్రచారంలో పాల్గొన్న వీరభద్రగౌడ్


ప్రజలకు అభివాదం చేస్తూ...